# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 79 | వరంగల్ | శుక్రవారం, 05 డిసెంబర్ 2025 | పేజీలు : 03







3లో

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## నిబంధనల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఈ వీసీలో అబ్జర్వర్ రవి కిరణ్ మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన లకు తగ్గట్టుగా జరుగుతున్నాయనిఅన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా



షేక్ మాట్లాడుతూ..జిల్లా లో 10 సర్పంచ్ స్థానాలు, 228 వార్డ్ స్థానాలు ఏకగ్రీవం కాగా..7 గ్రామ పంచాయతీ లలో సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలు మొత్తం ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు.బ్యాలెట్ పత్రాల వెరిఫికేషన్, ఆర్. ఓ. ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు.


# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# పదోన్నతులతో బాధ్యతలు పెరుగుతాయి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :**

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అర్ముడ్ విభాగం ఏ. ఆర్ అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన మల్లారెడ్డి, సాధిట్ అలీ, బీర్ దేవ్ లు గురువారం కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలు అందజేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. అధికారులు అప్పగించిన పనులను సమర్ధవంతంగా పూర్తి చేయడంతో పాటు పోలీస్ శాఖ పేరు ప్రతిష్ట పెంచే విధంగా విధులు నిర్వహించాలని సీపీ తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దేవరుప్పల మండలం,దేవరుప్పల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జక్కుల గంగరాజు.



బిఆర్ఎస్ పార్టీ బలపరచిన దేవరుప్పల మండలం,దేవరుప్పల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఏల సుందర్.



సేవ్ కాంగ్రెస్ బలపరిచిన దేవరుప్పల గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్.



పాలకుర్తి మండల కేంద్ర సర్పంచ్ అభ్యర్థినిగా కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ను బలపర్చిన బి.ఆర్.ఎస్ పార్టీ



పాలకుర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన 14 వ వార్డ్ అభ్యర్థినిగా నామినేషన్ వేసిన ఎలుమకంటి స్వప్న సతీష్..



వావిలాల గ్రామ భాజపా సర్పంచ్ అభ్యర్థి గా ఇలబెల్లి యాదమ్మ యాకయ్య నామినేషన్ దాఖలు



పాలకుర్తి మండల కేంద్ర 12 వ వార్డ్ అభ్యర్థిగా కత్తి. దస్తగిరి ని బలపర్చిన బి.ఆర్.ఎస్ పార్టీ



ముత్తరాం సర్పంచ్ అభ్యర్థినిగా బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్ ను బలపర్చిన కాంగ్రెస్



# డిపో మేనేజర్ రవిచంద్ర, సీఐ భవానితో సమావేశం

పాలకుర్తి వాణి, హనుమకొండ : టిఎంయూ నూతన కమిటీ రాష్ట్ర నాయకులు ఎండి గౌస్ రవీందర్, జిల్లా సెక్రెటరీ జితేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పాషా సిహెచ్ కిరణ్ చైర్మన్ ఆధ్వర్యంలో డిపో కమిటీని ఎన్నుకొన్నారు. కమిటీ మీటింగ్ కార్మికులతో నిర్వహించారు. తర్వాత వరంగల్ టు డిపో అధ్యక్షులుగా ఎం కల్పన, డిపో సెక్రటరీగా మూడు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా టి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా జి శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ వాణి, డిపో కోశాధికారిగా సురేష్ లను ఎన్నుకున్నారు. నాయకులు మేనేజర్ సిఐను కలిసి నూతన కమిటీని పరిచయం చేశారు.

# బీఆర్ ఎస్ మాజీ ఎంపీటీసీ బీజేపిలో చేరిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ ఎస్ బమ్మెర మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవసాని కృపాకర్, ఆ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాపోలు గట్టయ్య తో పాటు ఈరవెన్ను నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు హమాలీ యూనియన్ అధ్యక్షులు యట రాజు, రాపోలు సోమిరెడ్డిలు భాజపా మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు దొంగరి మహేందర్ సమక్షంలో చేరారు. మాజీ శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతీ నిరుపేదలకు చేరడం గర్వనీయమన్నారు. కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, పల్లె కుమార్, దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్, కదుదుల నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పాలకుర్తి గ్రామ సర్పంచ్ బరిలో (స్వతంత్ర) అభ్యర్దినిగా నామినేషన్ దాఖలు చేసిన తరాల అనిత - చంద్రబాబు.. (మాజీ ఉప సర్పంచ్ పాలకుర్తి)



పాలకుర్తి గ్రామపంచాయతీ 10వ వార్డు బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పబ్బ సంతోష్ కుమార్

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



పాలకుర్తి వాణి, కొడకండ్ల : కొడకండ్ల మండలం చెరువు ముందు తండాలో కు చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా చేరిన కార్యకర్తలకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు.కొత్తగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, యువత కోసం అవకాశాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషి తమను ఆకట్టుకుందని, అందుకే బిఆర్ఎస్‌ను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ చెరువు ముందు తండా నుంచి 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తాం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకోవడం ఇదే నిదర్శనం అని అన్నారు.చెరువు ముందు తండా గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చెప్పారు .ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షుడు ధరావత్ రవి, ధరావత్ తుకారాం, సర్పంచ్ అభ్యర్థి యాది నెహ్రూ బాలు, నరేందర్, రాము , సోమన్న, ధరావత్ బాలు, ఉపేందర్, సుమన్, పాండు, సుధాకర్ , సుందర్, విస్లావత్ శంకర్, జిన్నా, రవి, వంకుడోత్ రమేష్ నాయక్, శ్రీను రెడ్డి, సురేష్, కృష్ణ వరుణ్, దేవిసింగ్, ధరావత్ శంకర్, ధరావత్, చంద్రు, సంజలాల్, శ్రీను పాల్గొన్నారు.







# ఈనాడు జర్నలిస్ట్ మల్లేశంను పరామర్శించిన బాలసాని సురేష్ గౌడ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** స్టేట్ సీనియర్ ఈనాడు జర్నలిస్ట్ ఆకారపు మల్లేశం మాతృమూర్తి లక్ష్మి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణా స్టేట్ హై కోర్ట్ మాజీ ఏపీపి, బార్ కౌన్సిల్ మెంబెర్ అభ్యర్థి బాలసాని సురేష్ గౌడ్, గురువారం మల్లేశం తల్లి లక్ష్మి నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం మల్లేశంను పరామర్శించా రు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హెల్త్ అసిస్టెంట్ గోడిశాల భాస్కర్ గౌడ్, అంబాల వేణు గౌడ్,విజయ్ గౌడ్, కోర్లపాటి వంశీ, గోడిశాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిత్రాలు...

# సర్పంచ్‌గా గెలిపిస్తే వైఫై, టీవీ ఛానల్స్ ఫ్రీ

**పాలకుర్తి వాణి, ములుగు :** తమను సర్పంచ్ గెలిపిస్తే ప్రతి ఇంటికి వైఫై, ఐదేళ్లు టీవీ ఛానల్స్ పెట్టిస్తానని హామీ ఇచ్చిన ఘటన ములుగు జిల్లా ఏటూరునాగారంలో జరిగింది. బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ధనలక్ష్మి భర్త చక్రవర్తి పై హామీలతో కూడిన బాండ్ రాసిచ్చారు. పంచాయతీ ఫండ్ ప్రతి రూపాయి ఖర్చు గ్రామస్థులకు తెలియజేస్తానని పేర్కొన్నారు. గోదావరి కరకట్ట లీకేజీలు అరికడతామని, సైడు కాలువలు, కోతుల బెడద నుంచి విముక్తి కలిగిస్తామన్నారు.




# ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల కళాశాల (బాలికలు) నిలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్ విద్యార్థినులను ఉద్దేశించి ఆన్లైన్ మోసాలు జరిగిన వెంటనే 1930 ను సంప్రదించాలని, ఏదైనా ఇబ్బంది జరిగిన మొదటి గంటలోపే సమాచారం ఇచ్చినట్లయితే సమస్య పరిష్కారం సులభతరం అవుతుందని, మొదటి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ గా పిలుస్తారని తెలిపారు. వర్ధన్నపేట ఏసిపి నరసయ్య మాట్లాడుతూ విద్యార్థినులు తాము నేర్చుకున్న ఈ విషయాలన్నిటినీ తమ తల్లి దండ్రులకు, బంధువులకు చేరవేసి ఏ ఒక్కరు కూడా ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని కోరారు. విద్యార్థినులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ జానకిరామ్ రెడ్డి, స్థానిక ఎస్సై రాజు, ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# స్టేట్ మీట్‌కి సుధా స్కూల్ విద్యార్థి ఎంపిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సుధా స్కూల్ విద్యార్థి పన్నీరు సంకీర్త్ కబడ్డీ స్టేట్ మీట్ కి ఎంపిక కావడం పాఠశాల పరిసరాల్లో హర్షాతిరేకాలను రేకెత్తించింది. కబడ్డీ సెలెక్షన్లలో అద్భుత ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థి సంకీర్త్, రాబోయే రోజుల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరగనున్న స్టేట్ మీట్ లో పాల్గొనున్నాడు.ఈ సందర్భంగా సుధా స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక విజయ్‌కుమార్ మాట్లాడుతూ "మా పాఠశాలకి ఇది గర్వకారణం. క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం ఎంతో ఆనందంగా ఉంది. సంకీర్త్ మరింత ఎత్తులకు చేరాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు సంకీర్త్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



పాలకుర్తి మండల కేంద్ర మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేసిన కమ్మగాని విజయ నాగన్న గౌడ్..




పాలకుర్తి గ్రామ పంచాయతీ 13వ వార్డ్ (బి.ఆర్ ఎస్ పార్టీ) అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గాదెపాక కిరణ్ కుమార్.

## ఓటేస్తే....ఫ్రీ కటింగ్ షేవింగ్

**పాలకుర్తి వాణి, సిద్దిపేట : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో వార్డు సభ్యులకు బంపర్ ఆఫర్ ఇచ్చిన అభ్యర్థి. వార్డు మెంబర్ గా గెలిపిస్తే వార్డు సభ్యులందరికీ ఉచితంగా షేవింగ్ , కటింగ్ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.**



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341